# అన్నయ్యమనవాడే

శ్రీ కేతినీడి
నరసింహారావు

'అన్నయ్య మనవాడే కాని, వదెన మన వదెన ఎలాగౌతుందిరా'— అన్నారు నాన్న.

'ఏమయినా అన్నయ్య మంచివాడు నాన్నా! వదె నెలాంటిదైతే మనకెందుకు? అయినా అన్నయ్యను చూసి చాలా కాలమైంది.'

'ఏమో నీ యిష్టం, వెళ్ళినా వెంటనే తిరిగి వచ్చేయి'—అంటూ నాన్నగారు బయటకు వెళ్ళిపోయారు.

కాలేజీ మూశారు. ఇంటివద్ద ఏం తోచటంలేదు. పోనీ అన్నయ్యను చూసి చాలా కాలమైంది, ఒక్కసారి వెళ్ళి చూసివద్దామనుకున్నాను, ఏమంటారో అని నాన్నగారి నడిగాను.

నాన్న ఒక పెద్దగాథ చెప్పుకొచ్చారు. 'వెళ్ళినా నీ గౌరవం నీకు దక్కదన్నారు. 'వెళ్ళకపోవడమే మంచిద'న్నారు. చిన్నప్పటినుంచి అన్నయ్య నన్ను ఎంతో ప్రేమతో ఆదరించేవాడు. నా చదువు విషయంలో అన్నయ్య ఎంతో శ్రద్ధ చూపేవాడు. అయినా అన్నయ్య దగ్గరకు వెళ్ళడం గౌరవంకోసం కాదు, అన్నయ్యను చూడాలనే. నాన్న చెప్పినట్లు 'అన్నయ్య మనల్ని పూర్తిగా మర్చిపోయా' డంటె నాకు నమ్మకం కలగడంలేదు. తనని పెంచి పెద్దవాణ్ణి చేసి, చదువు సంధ్యలు చెప్పించి, ఈనాడు తాను ఉద్యోగం చేసి నాలుగు రాళ్ళు సంపాదిస్తూ హాయిగా సంసారం చేసుకోడానికి కారకులైన నాన్నగార్ని అన్నయ్య అంత తేలికగా మరిచిపోతాడంటే, అంత చిన్నచూపు చూస్తాడంటే నేను నమ్మలేకపోయాను. అన్నయ్య అంత కృతఘ్నుడా?... అంత వివేకరహితుడా?...

అయినా అన్నయ్య ప్రవర్తన నాకు చిన్నప్పటినుంచీ బాగా తెలుసు, నాన్నగారంటె అన్నయ్య జడుస్తూనేవుంటాడు. నాకు జ్ఞాపకం వున్నంతవరకూ నాన్నగార్ని అన్నయ్య ఎప్పుడూ ఎదిరించలేదు కూడా. వదెనెంత అయిష్టంగా చెబితే మాత్రం అన్నయ్య అంత తెలివితక్కువగా ప్రవర్తిస్తాడా?

అన్నయ్యకు ఉద్యోగమై కాకినాడ వెళ్ళినతరువాత ఇంతవరకూ అన్నయ్యను చూడ్డమే పడలేదు. ఆ మరునాడే కాకినాడ బయలుదేరాను.



ఆరోజు ప్రొద్దున్నే కాకినాడ చేరేటప్పటికి, 10 గంటలయింది. అడ్రసు ప్రకారం అన్నయ్యగారింటికి వెళ్ళాను. నే వెళ్ళేటప్పటికి అన్నయ్య ఆఫీసుకి వెళ్ళిపోయినట్లున్నాడు. హేండ్ బేగ్ డ్రాయరుమీదపెట్టి పడకకుర్చీలో కూలబడ్డాను. వదెన వచ్చి ఒకసారి నన్ను చూసి లోనకు వెళ్ళిపోయింది. కాస్సేపటికి వంటిది చెంబుతో నీళ్ళు తెచ్చి "కాళ్ళు కడుక్కో నాన్నా!"—అంది.

కాళ్ళుకడుక్కొని, మంచినీళ్ళు త్రాగి కుర్చీలో కూర్చున్నాను.

అరగంట, గంట గడిచింది, లోనకు వెళ్ళిన వదెన తిరిగిరాలేదు. కడుపులో కాలిపోతోంది, కాఫీ నీళ్ళయినా పొయ్యలేదు. మంచీ, చెడ్డా అడగడం లేదు; పోనీ చివరకు పలుకరించడానికైనా పలుకరించలేదు. గడియారంవైపు చూశాను. 11 గంటలయింది. వంటిదాన్నడిగాను. "నాన్న ఎప్పుడొస్తారమ్మా?" అని. "ఒంటిగంటకొస్తారు"అంది మెల్లగా.

అన్నయ్య వచ్చేంతవరకూ అలా కుర్చీలో కూర్చోవలసిందేనా? అయినా వదెనకు నేనంటె అంతకోపం ఎందుకు? ఆమెకు నేనేం అపచారం చేశాను? నాతో ఎందుకు మాట్లాడకూడదు?

కోపం దుఃఖం రెండూ ఒకదానివెంట మరొకటి ముందుకు తోసుకొస్తున్నాయి కంఠమ్మట నీరు కాళ్ళపర్యంతం వచ్చింది


వర్షాగ్రస్తమైనా, కాకపోయినా
చంద్రబింబం ఎల్లప్పుడు శోభాయమానం
గానే వుంటుంది. కాని, వనితల వదనబింబం
మాత్రం కృష్ణ సర్పాలవంటి వినీలకుంతలాలతో కూడా
కూడుకున్నప్పుడే శోభిస్తుంది.
శిరోజవృద్ధికి
కేశవర్ధనిని
వాడండి

కేశవర్ధని అ 14; షాంపూ అ. 14 అందరు డీలర్లవద్ద లభిస్తాయి.
లేక సౌత్ఇండియా కెమికల్స్, క్రాస్కట్ రోడ్. కోయంబత్తూరుకు వ్రాయండి.

నాన్న చెప్పనే చెప్పాడు. కానీ ఆయన మాట వినిపించుకోకుండా వచ్చాను. నాన్న చెప్పిన కథంతా తిరిగి నా చెవుల్లో గింగురు మంటూంది.

"చిన్నప్పటినుంచి ఎంతో ప్రేమతో పెంచాను. పెద్దవాణ్ణి చేశాను. ఒకవైపు బరువుగా సంసారం మోస్తూ, మరోవైపు కష్టపడి చదివించాను. వివాహం చేశాను. తిరిగితిరిగి పట్టరాని వాళ్ళకాళ్ళుపట్టి ఉద్యోగం వేయించాను. ముందువచ్చిన చెవులకంటె వెనుకవచ్చిన కొమ్ములువాడి అన్నట్లు—ఇంతచేసిన నన్ను, పోనీ నన్ను తండ్రిగానైనా గుర్తించలేదు. తండ్రి కివ్వవలసిన గౌరవంకూడా యివ్వలేదు. భార్య మాటలకు లోనై ఆత్మస్వాతంత్ర్యాన్ని చంపుకుని అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమెకు నేనేం అపచారం చేశానో, ఏమో నామీద ఆమె కెంతో కోపం. ఆమె వాడికేం చెప్పి నూరిపెట్టిందో, వాడు నన్ను చూస్తే చిరచిరలాడతాడు. ఉద్యోగంలో చేరి సంవత్సరమైంది. ఒక్క కానీకూడా యింటికి పంపలేదు. పంపించకపోతేమానె, ప్రతీనెలా ఉత్తరంమీద ఉత్తరం "నాన్నా! డబ్బుకు చాలా బాధపడుతున్నాను. వచ్చే నెల జీతం పదిహేనురోజులకే సరిపోవటంలేదు. వెంటనే డబ్బు ఏమైనా పంపించండి—"ఇదీ వాడువ్రాసే ఉత్తరాలలోని సారాంశం.

"ఎన్నో బాధలకోర్చి కష్టపడి చదివించాను. పెళ్లిచేసి ఉద్యోగం వేయించాను. రెక్కలు రానంతవరకే డొక్కలు నింపగలం కానీ, ఉద్యోగంచేస్తూ, భార్యతో కాపురం చేస్తున్నప్పుడుకూడా ఎంతకాలమని డబ్బు పంపించగలం? అయినా మనం ఏమంత భూమీ, పుట్రా వున్నవాళ్ళం? రెక్కలమీద బ్రతికేవాళ్ళం, 'అబ్బాయీ! దుబారా ఖర్చులు తగ్గించు. సినీమాలకు, డిన్నర్లకూ పెట్టే డబ్బు క్లుప్తంగా సంసారానికి సరిపెట్టుకో. సుఖంగా జీవయాత్ర సాగించగలుగుతావ్. ఇవి నీ మేలు కోరి చెప్పే మాటలు కాని నాకోసమేం కాదు. ఇవాళ వుండి రేపు పోయేవాళ్ళం మేం. గ్రహించుకో'-అంటూ జవాబు వ్రాశాను. ఇంక ఉత్తరాలు వ్రాయటం మానుకున్నాడు.

'కన్నకడుపు కాబట్టి కనికరం కలిగింది. కొడుకు పరాయిచోట బాధపడుతున్నాడంటె చూడకుండా వుండలేకపోయాను. పోనీ నాలుగు మందలించివద్దామని నాలుగు రాళ్ళు వేసుకుని బయిలుదేరాను.

'నే యింటికి వెళ్ళేటప్పటికి మీ అన్నయ్య యింకా ఆఫీసునుంచి రాలేదు.



"ఒరేయ్! గోపీ! దిగరా..."

మీ వదిన నన్ను బయట చూసి లోనకు వెళ్ళిపోయింది. తిరిగి బయటకు రాలేదు. ఎండనపడి వచ్చాను. చివరకు దాహం తీసుకుంటారా అని కూడా అడగలేదు. అసలు నే వచ్చేనన్న సంగతే మర్చిపోయినట్లుంది. పోనీ నన్ను మామగారు, పూజ్యుడు, అనే భావం వదలి, యింటికి వచ్చిన అతిథిగా కూడా సత్కరించలేదు. చదువుకున్న పిల్ల, మంచిచెడ్డలు తెలుసుకుని మర్యాదతో మసలుకుంటుందని, ఏరి, కోరి, తెచ్చి వివాహం చేశాను. కానీ యింత అన్యాయంగా ప్రవర్తిస్తుందనుకోలేదు. అడిగిన వెంటనే డబ్బు పంపించలేదని, కోపం అనుకుంటాను! భర్త దుబారాఖర్చు పెడితే మందలించి ఖర్చు తగ్గించే బాధ్యత ఇల్లాలిపైనుంటుంది. కానీ భర్తతోపాటు ఆమె దుబారాగా ఖర్చు పెడుతూంటె సంసారాలాగుతాయా? మామగారు ఎంత కాలమని పంపుతుంటారు?

(53 వ పేజీ చూడండి)

# ★ అన్నయ్యా మనవాడే ★

(25-పేజీ తరువాయి)

"ఇంతలో మీ అన్నయ్య ఆఫీసునుంచి వచ్చాడు. చురచురా నన్ను చూస్తూ లోనకు వెళ్లిపోయాడు. ఎప్పుడు భోంచేశాడో ఏమో తిరిగి జోళ్ళు తొడుక్కుని చరచరా బయటకు వెళ్ళిపోయాడు.

"చిన్నతనంలో తల్లిపోయినప్పటినుంచి తల్లయినా, తండ్రియినా, నేనే అయి ప్రేమతో పెంచాను. పెద్దవాణ్ణి చేశాను. తిరిగి వివాహం చేసుకుంటె పిల్లలకేం లోటు వస్తుందో అని మీసౌఖ్యంకోసం, నాసౌఖ్యాన్ని మరిచాను. పెద్దకొడుకు ఉద్ధరిస్తాడన్న ఆశతో, కష్టపడి చదివించాను, వివాహం చేశాను.

"ఇవన్నీ తెలుసున్న మీ అన్నయ్య, ఈనాడు తనభార్యముందు అస్వతంత్రుడు! వాడిదృష్టిలో భార్య ఒక దైవం! భార్యవాక్కు వేదవాక్కు!!

"నా ఆశలు నిరాశలైనందుకు విచారించను. ఉద్ధరిస్తాడన్న కొడుకు అసహ్యించుకొన్నందుకు విచారించను. రెక్కలాడినంత కాలం. ఒకరిమీద ఆధారపడ నవసరం లేదు. కొడుకు ఎక్కడో ఒకచోట ఆనందంగా బ్రతుకుతున్నాడంటె తండ్రి సంతోషిస్తాడు. ఫలానా వారబ్బాయి పట్నంలో ఉద్యోగం చేస్తున్నాడని నలుగురూ అనుకుంటూంటె అదే పదివేలని మురిసిపోయేవాణ్ణి. అంతకంటె నాకు వేరే కొరతగిందేమీ లేదు.

"అబ్బాయీ! పెళ్లికానంతవరకే తల్లైనా, తండ్రయినా, అన్నయినా, తమ్ముడైనా, ఆతరువాత అలివంకవారు ఆత్మబంధువులు! తనవైపువారంటె తగని అసహ్యం! ఇదీ యిప్పటి లోకపుతీరు!

"మాసీ చూడనట్లు చరచరా వెళ్ళిపోయాడు కాని 'ఎప్పుడొచ్చావ్ నాన్నా?' అనలేదు. 'ఎలావున్నావ్ నాన్నా' అనలేదు. 'చివరకు భోంచేశావా నాన్నా?' అనలేదు. మానవత్వానికి దూరమై, పశువుకంటె హీనంగా ప్రవర్తించాడు. నేనిప్పుడనుభవించేబాధ, నువ్వూ ఒక తండ్రివై, నీకొడుకు కూడా యిలా ప్రవర్తించిన నాడు కాని నీకూ అర్థంకాదు.

కన్నకొడుకే యింతకర్కశంగా ప్రవర్తిస్తే పరాయిదైన కోడలికి అపేక్ష ఎలాగొస్తుంది?"—

నాన్న ఈమాట అంటున్నప్పుడు ఆ లోతుకుపోయిన, ఎఱ్ఱటికళ్లనుంచి, కన్నీటిబిందువులు ముత్యాల్లా రాలాయి. "వెళ్లినా నీగౌరవం వాళ్లు కాపాడలేరు. తరువాత నీయిష్టం"—నాన్న చెప్పిన ఈచివరిమాట నాచెవుల్లో గింగురుమంటూంది.

—నాన్న చెప్పినదంతా ఒక్కసారి నాదృష్టిపథంలో గిఱ్ఱున తిరిగింది.

—టైమ్ చూశాను ఒంటిగంటయ్యింది. వదిన అప్పటికీ బయటకు రాలేదు. కోపం శరీరాన్ని దహించివేస్తోంది. అన్నయ్య కనిపిస్తే ఒక్కసారి గట్టిగా ఏమేమో అడగా లనిపించింది.

అంతలోనే మరో ఆలోచన. అన్నయ్యతో ఘర్షణపడటం అనవసరమనిపించింది.

అంతలోకే మరో ఆలోచన: అన్నయ్యతో ఘర్షణపడటం అనవసరమనిపించింది. నాన్నమాటలు పెడచెవిని పెట్టి వచ్చినదాని ఫలితం. నన్ను నేను ఒక్కసారి నిందించుకున్నాను.

అన్నయ్య వచ్చేవేళయింది. ఒకవేళ వచ్చినా జరిగేదేమీ లేదు. నాన్నకు జరిగినట్లే నాకూ తప్పదనుకున్నాను. అందుకే మెల్లిగా జారుకోవటం మంచిదనుకున్నాను. డ్రాయరుపై లెదర్ బాగ్ తీసుకుని చరచరా బయటకొచ్చి స్టేషన్‌దారి పట్టాను.

నేవెళ్లేటప్పటికి స్టేషన్‌లో రైలురెడీగా వుంది. టికెట్ తీసుకుని పెట్టెలో యెక్కాను. ఇంతలో 'గార్డు' విజిల్ కూడా ఇచ్చాడు.

దూరాన్నుంచి అన్నయ్య అనుకుంటాను...అవును ... అన్నయ్యే ... చెమటలు కక్కుకుంటూ పరుగెత్తుకొస్తున్నాడు. నన్ను చూసి ఒక్కసారి 'గోపీ!—'అన్నాడు. నే మాట్లాడలేదు......

"ఒరేయ్! గోపీ! దిగరా"—అన్నాడు గట్టిగా అన్నయ్య. ఇంతలో బండికదలింది. ఒక్కసారి నాకండ్లనుంచి జలజలా కన్నీరు కారింది. 'గోపీ!...గోపీ!' — అంటున్న అన్నయ్య పిలుపులు రైలు శబ్దంలో కలిసిపోయాయి—

* * *

వైశాఖ మాసంలో ఒక రోజు, మధ్యాహ్నం 12 గంట అవుతోంది. ఎండ తీక్షణంగా వుంది. వేడి గాడ్పులు గట్టిగా వీసురుతున్నాయి. ఇంటిలో పిట్ట కూడా బయటకు రావటంలేదు. వీధి నిర్మానుష్యంగా వుంది.

నాన్న చెమటలు కక్కుకుంటూ అప్పుడే పొలాన్నుండి వచ్చాడు. నేను వరండాలో కూర్చుని చదువుకుంటున్నాను.

ఇంటిముందు బండాగిన శబ్దం, లేచి చూశాను. రెండు బళ్లు వీధిలో నిలబడ్డాయి. బండ్లనిండా సామాను, చివరి బండి వెనకాల అన్నయ్య. నాన్నా, నేనూ ఒక్కసారి నిర్విణ్ణులయ్యాం.

ఎవరూ...? అన్నయ్యేనా?... కారుతున్న చెమట, రేగిన జుట్టూ, చిరిగిన షర్టు...నాకనుమాన మొచ్చింది. చూశాను. అవును!...అన్నయ్యే...మరి ఎందుకిలా తయారయ్యాడు? అయినా ఎందుకిలా వచ్చేశాడు?

అన్నయ్య నాన్న రెండు చేతులూ పట్టుకుని చంటి పిల్లాడిలా 'బార్' మన్నాడు. నాన్న కండ్లమ్మట అప్రయత్నంగా వచ్చిన కన్నీరు అన్నయ్య చేతులమీదుగా జారిపోయింది. వదిన బండి దిగలేదు. సిగ్గుతో అలాగే బండిలో కూర్చుంది. అచేతనావస్థలో నే నలాగే శిలా ప్రతిమలా నుంచుని వాళ్లిద్దరిని చూస్తున్నాను.

ఆతరువాత తెలిసింది. అన్నయ్య దుబారా ఖర్చులపాలంగా ఆఫీసు డబ్బు వాడుకోవటం, పై అధికారి 'చెకింగ్'కు రావటం, ఆ తరువాత అన్నయ్యకు 'డిస్మిస్' ఆర్డర్సు చేతికి రావటం!

అన్నయ్యలా నాన్న అసహ్యించుకోలేదు. ప్రేమతో ఓదార్చాడు. 'శరీరంలో శక్తి వున్నంత కాలం తిండికి లోటుండదు. ఇన్నాళ్ళూ పోషించలేదూ, అలాగే. అధైర్యపడకు' అన్నాడు నాన్న. అన్నయ్య పరిస్థితి తల్చుకుని, విధిగా రెండు కన్నీటిచుక్కలు విడిచాను. అంతకంటె ఏమి చెయ్యగలను? ★

